తెలుగు దినపత్రిక

# సిద్ధిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్ : 9866338848

www.siddipetpower.com

మంగళవారం | 18-03-2025 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు | సంపుటి 01 | సంచిక 58 | వెల : 06 రూ

## బిసి బిల్లుకు బిఆర్ఎస్ మద్దతు



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి విపక్ష బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీ బిల్లును బీఆర్ఎస్ పార్టీ పక్షాన మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. "విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 42 శాతం రిజర్వేషన్ ఫలితాలు వారికి అందినప్పుడు ఆ వర్గాలు చాలా సంతోషపడతాయి. వారికి ఆ ఫలితాలు అందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.. రాష్ట్ర శాసనసభలో మనం బిల్లు ఏర్పాటు చేయడంతో పాటు పార్లమెంటులో పోరాటానికి కూడా బీఆర్ఎస్ పార్టీ కలిసి వస్తుందని తెలుపుతున్నాను" అని హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. 'లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు.. ఆయన వెనకాల 100 మంది ఎంపీలు కూడా ఉన్నారు.. ఈ బిల్లు కోసం రాహుల్ గాంధీ గట్టిగా పూనుకోవాలి' అని హరీష్ రావు సూచించారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ఎన్నికలో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించారు. అంతేకాదు.. మొట్టమొదటిసారిగా దేశంలో గౌడ కులస్థుల కోసం మద్యం షాపుల్లో రిజర్వేషన్ సైతం తెచ్చారని అన్నారు. 'రేపు బడ్జెట్ పెడుతున్నారు కాబట్టి బీఆర్ఎస్ పార్టీ పక్షాన మూడు డిమాండ్లను ప్రభుత్వం ఎదుట పెడుతున్నాం.. ఎలాంటి బేషజాలకు పోకుండా ఆ మూడు అంశాలను బడ్జెట్‌లో చేర్చాలని కోరుతున్నాం' అని తెలిపారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి.. బీసీలకు సబ్ ప్లాన్ అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.. క్యారీ ఫార్వర్డ్ విధానంలో అమలు చేయాలి.. బీసీ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీకి సైతం వచ్చి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాం.. ఇచ్చిన మాట ప్రకారం బీసీ సబ్ ప్లాన్‌ను చేర్చండి అని హరీష్ రావు రిక్వెస్ట్ చేశారు. ఇందు కోసం బడ్జెట్లో రూ. 20,000 కోట్ల నిధులు పెట్టాలని సూచించారు. మేం చేసిన డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు అనుమతి అవసరం లేదని, వాటిని వెంటనే అమలునకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పునర్విభజన అంశంపై తెలంగాణ ప్రభుత్వం అఖిల పక్షం



లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అసెంబ్లీ కమిటీ హాలులో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. సమావేశానికి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, మజ్లిస్ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రతినిధులు హాజరు కాలేదు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలు పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించాయని, దీంతో పునర్విభజన జరిగితే నష్టం జరుగుతుందని అంటున్నారు. ముఖ్యంగా, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పునర్విభజనపై గళమెత్తుతున్నారు

## మంత్రివర్గం నుండి మంత్రులను తొలగిస్తేనే పాలనపై పట్టు ఉన్నట్లా?

- ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామన్న రేవంత్ రెడ్డి
- పథకాల అమలులో పారదర్శంగా వ్యవహరించాలి
- ఎస్సీ వర్గీకరణ కోసం మూడున్నర దశాబ్దాలుగా ఉద్యమం జరుగుతోందని వెల్లడి



తనకు పరిపాలనపై పట్టు రాలేదని కొంతమంది అంటున్నారని, మంత్రివర్గం నుండి మంత్రులను తొలగిస్తేనే పట్టు ఉన్నట్లా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు సాధించినట్లు అవుతుందా? అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని తమ ఎమ్మెల్యేలకు, అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నామని తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 54 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. మొదటి ఏడాదిలో ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పథకాలతో లక్షలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని అన్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు త్వరలో నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తామని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత ఇప్పటి వరకు కులగణన జరగలేదని తెలిపారు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మూడున్నర దశాబ్దాలుగా ఉద్యమం జరుగుతోందని తెలిపారు. తాము అబద్ధాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడిందని అన్నారు. ఇక, ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ. 3 కోట్లు పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు.

## తెలంగాణ ప్రజా ప్రతినిధులకు టీటీడీ శుభవార్త



- ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం
- మార్చి 24 నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు
- సోమ, మంగళవారాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం
- బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం

తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు ఉంటాయని టీటీడీ వెల్లడించింది. కాగా, గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రజాప్రతినిధులను అప్పటి టీటీడీ పాలకులు, అధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు స్వీకరించే విధానం అమలు కానుంది. సోమ, మంగళవారాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం కేటాయింపు ఉంటుంది. అలాగే బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం ఉంటుంది. ఒక ప్రజాప్రతినిధి తాలూకు ఒక సిఫార్సు లేఖపై ఆరుగురికి మించకుండా దర్శన అవకాశం కేటాయించనుంది. ఏపీ ప్రజాప్రతినిధులకు ఇకపై సోమవారం దర్శనానికి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. దానికి బదులుగా ఆదివారం దర్శనం కోసం శనివారం నాడు టీటీడీ లేఖలు స్వీకరించనుంది. సుదీర్ఘంగా చర్చించి, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు టీటీడీ వెల్లడించింది. ఈ మార్పులను దృష్టిలో ఉంచుకొని సిబ్బందికి సహకరించాలని భక్తులను టీటీడీ కోరింది.

# ఈజీ మనీకి అలవాటు పడి ఇబ్బందుల పాలు కావద్దు

- బెంట్టింగ్ లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది
- మోసపూరిత ప్రకటనలు, నమ్మి సందేశాలు సందేశాలు ఇతర వివరాలు పంపవద్దు
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,




సిద్ధిపేట పవర్: ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు, ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారు, బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుంది, యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లున్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫేక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఅక్రమ బెట్టింగ్ యాప్లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

- బీసీ లకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసన సభ ఆమోదం పొందడం పట్ల అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద స్వీట్లు తినిపించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ , బీసీ ఎమ్మెల్యేలు.



# సిద్ధిపేట జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సాదుల ఆత్మ రాములు !!

- అభినందించిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ



సిద్ధిపేట పవర్: సిద్ధిపేట అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సాదుల ఆత్మరాములు ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే జీవో జారీ జరిగింది. సోమవారంరోజు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ జివో కాపీ ని క్యాంపు కార్యాలయం లో జీవో పత్రాన్ని అందజేశారు.సాదుల ఆత్మారాములు తన నియమానికి సహకరించిన జిల్లా మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ, శ్రీమతి కొండా సురేఖ, శ్రీ పొన్నం ప్రభాకర్ గారికి, జగ్గారెడ్డి కి, ముఖ్యంగా నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ కి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.నర్సా రెడ్డి కి , చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదములు తెలపడం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెట్ ప్లేదర్ ఎండీ రఫియిద్దిన్, డీసీసీ లీగల్ సెల్ జీవన్ రెడ్డి, న్యాయవాదులు రేణుక, బైరి ప్రవీణ్, సాదుల సాయి ప్రతాప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధిపేట పీపుల్స్ హాస్పటల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు

- పేదప్రజల సౌకర్యార్థం ఆరోగ్యశ్రీ నీ సద్వినియోగం చేసుకోవాలి
- పీపుల్స్ హాస్పటల్ వైద్యుల వెల్లడి



సిద్ధిపేట పవర్: ప్రజల సౌకర్యార్థం సిద్దిపేట పీపుల్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేయమని ఆసుపత్రి వైద్యులు కిషన్, మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతి తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పీపుల్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం న్యూరో సర్జరీ, న్యూరాలజీ క్రిటికల్ కేర్ ,యూరాలజీ, పల్మోనోలజీ ,నెఫ్రాలజీ, కార్డియాలజీ సేవలు ఆరోగ్యశ్రీలో అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలో ఆర్తో, జనరల్ సర్జరీ ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లాంటి మహానగరాలలో ఉండే కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సౌకర్యాలు కల్పించామని, వెంటిలేటర్ సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. ఈ సదవకాశాన్ని సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు అందరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలలో వైద్యులు పున్నం చందర్,దీపక్ జాదవ్,నిరంజన్ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం



సిద్ధిపేట పవర్ దినపత్రిక: చేర్యాల టౌన్: చేర్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుస్క కృష్ణ తల్లి గుస్క నర్సవ్వ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరితమైంది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి అయన తల్లిదండ్రులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి- అనిత కలిసి సోమవారం గుస్క నివాసంలోని కృష్ణ కుటుంబ సభ్యులను కలిసి వారి తల్లి యోగక్షేమలను అడిగి తెలుసుకోని వైద్య ఖర్చుల నిమిత్తం 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

# అదిరిపోనున్న ఐపీఎల్-2025 ఓపెనింగ్ సెర్మనీ

- మార్చి 22న నుంచి ఐపీఎల్ 18వ సీజన్
- తొలి మ్యాచ్ లో కేకేఆర్ ఐ ఆర్సీబీ
- ఈడెన్ గార్డెన్స్ లో ప్రారంభ వేడుకలు



ఐపీఎల్ 18వ సీజన్ కు మరో ఐదు రోజుల్లో తెరలేవనుంది. మార్చి 22న ఐపీఎల్-2025 పోటీలు గ్రాండ్ గా ప్రారంభం కానున్నాయి. టోర్నీ ప్రారంభ మ్యాచ్ లో డిఫెండింగ్ చాంప్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ ఈ మ్యాచ్ కు వేదిక. కాగా, ఈ మ్యాచ్ కు ముందు ఐపీఎల్ ప్రారంభోత్సవం కళ్లుచెదిరేలా నిర్వహించనున్నారు. బాలీవుడ్ తారలు శ్రద్ధా కపూర్, వరుణ్ ధావన్ తమ హై ఎనర్జీ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ తో అదరగొట్టనున్నారు. ప్రముఖ గాయకులు అరిజిత్ సింగ్, శ్రేయా ఘోషల్ కూడా తమ గానామృతంతో ప్రేక్షకులను ఉర్రూతలూగించనున్నారు. కాగా, రెండు నెలల పాటు సాగనున్న ఐపీఎల్ పోటీలు మే 25న జరిగే ఫైనల్ తో ముగియనున్నాయి.